# తెహెలాకా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సోమవారం | 06-04-2026 | పేజీలు : 6





# క్రీడా సదుపాయాల కల్పనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలి


- దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవన్న సీఎం రేవంత్‌రెడ్డి
- క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తు బారిన పడటం బాధాకరమని ఆందోళన
- జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించటం సంతోషకరమన్న సీఎం
- రాజేంద్రనగర్‌లో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా శంకుస్థాపన
- కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్, హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్



సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించామని, తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్లు, డీఎస్పీ ఇచ్చాం : అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేసినట్లు గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తోందని తెలిపారు. బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్లు, డీఎస్పీ ఇచ్చి ప్రోత్సహించామన్నారు. క్రికెటర్ సిరాజ్‌కు రూ. కోటి, ఇంటి స్థలంతో పాటు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చి సత్కరించినట్లు తెలిపార. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరమైన విషయమని ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారని అన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో చాలా ముందున్నారని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఒలింపిక్స్‌లో భారత ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం లేకపోవటం విచారకరమని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ సాధించలేకపోవటం బాధాకరమని చెప్పారు. క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం తాము దక్షిణ కొరియాలో పర్యటించినట్లు తెలిపారు. హైదరాబాద్‌ను

మిగతా 2లో

జాతీయ స్థాయిలో పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2026 ముగింపు వేడుకల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని కొనియాడారు. పోలీసు గూఢాచారిగా బీఎన్ మల్లిక్ దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాలకంటే వెనుకబడి ఉన్నామన్న సీఎం రేవంత్ రెడ్డి దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.




## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది: మోదీ

- బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాం బీజేపీ మహావిజయంతో ప్రజల్లో భరోసా పెరుగుతుంది: ప్రధాని మోదీ
- ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ప్రధాని మోదీ
- సినిమాలపై కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపణ

2లో

## కేరళలో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది : అమిత్ షా



- కేరళ యువతకు సరైన ఉద్యోగాలు లేవు
- ఫలితంగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారు
- ఇకపై అలాంటి అవసరం రాకుండా కేరళను అభివృద్ధి చేస్తాం
- కున్నతునాడు నియోజకవర్గంలో అమిత్ షా వ్యాఖ్యలు

2

## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు



2లో

- నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ
- ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం
- 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు
- అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం



2లో


## ఇరాన్‌లో రికార్డు స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్...

## కాల్పుల విరమణ ఒప్పందానికి ఇంకా 48 గంటలే మిగిలి ఉంది

- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- మరోసారి ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడి హెచ్చరిక
- తాను విధించిన గడువుకు మరో 2 రోజులే మిగిలి ఉందన్న ట్రంప్

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత ముదురుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై కఠిన వ్యాఖ్యలు చేశారు. తమతో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి లేదా కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్‌కు కేవలం 48 గంటల గడువు మాత్రమే మిగిలి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ గడువులోగా నిర్ణయం తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్టులో తీవ్ర భాషను ఉపయోగించారు. "సమయం వేగంగా గడుస్తోంది. 48 గంటల్లోగా నిర్ణయం తీసుకోకపోతే నరకం మిమ్మల్ని చుట్టుముడుతుంది" అని వ్యాఖ్యానించారు. గతంలో

మిగతా 2లో



## హర్మూజ్ జలసంధి దిగ్బంధనం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం


ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కీలకమైన హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నియంత్రించడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. ప్రపంచంలోని మొత్తం చమురు రవాణాలో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండానే జరుగుతుంది. దీని మూసివేతతో

మిగతా 2లో

## కాంగ్రెస్‌కు 'బబ్బర్ షేర్' ప్రచారం- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు: రాహుల్ గాంధీ

అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్య

2లో



# క్రీడా సదుపాయాల కల్పనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలి : సీఎం రేవంత్ రెడ్డి

దేశానికి ఆదర్శంగా : హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లీలా హోటల్‌లో స్పోర్ట్స్ హబ్ బోర్డు మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, సభ్యులు ఉపాసన, కావ్య మారన్, సంజీవ్ గోయెంకా హాజరయ్యారు. సి.శశిధర్, జయేష్ రంజన్, స్పోర్ట్స్ ఎండీ సోనీ బాలాదేవి వంటి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గచ్చిబౌలి స్టేడియాన్ని అత్యుత్తమ క్రీడా వేదికాగ తీర్చి దిద్దడమే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడల్లో హైదరాబాద్‌ను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, జూన్ 2న గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్న సీఎం గచ్చిబౌలి స్టేడియంలో హెలిప్యాడ్, ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. తెలంగాణలో దీర్ఘ కాలంలో క్రీడల అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.పిప్రిలో భారీ బహిరంగ సభ : సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు బాసర ఆలయాన్ని దర్శించుకోనున్నారు. బాసర ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఆదిలాబాద్ జిల్లాలోని పిప్రి చేరుకోనున్నారు. పిప్రిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం పిప్రిలో జరిగే బహిరంగ సభకు హాజరై ప్రసంగిస్తారు.

**హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన - ప్రభుత్వానికి సీజేఐ అభినందనలు**రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైకోర్టు రెండో జోన్ భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకుస్థాపన చేసే ప్రదేశానికి చేరుకున్న జస్టిస్ సూర్యకాంత్‌కు రేవంత్ రెడ్డి సహా న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీజేఐ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించిన నమూనాలను పరిశీలించారు. నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేద పండితుల సమక్షంలో




జరిపిన శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడారు. దాదాపు 23 ఏళ్ల సుదీర్ఘ కాలంగా న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే హైకోర్టు జోన్-1 భవన కాంప్లెక్స్ నిర్మాణంలో ఉందని, ప్రస్తుతం హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ అని, కోర్టు గది వెనక మరో ప్రపంచం ఉంటుందని తెలిపారు. కోర్టు కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయని, జడ్జిల నివాస సముదాయాల్లో కార్యకలాపాలు నడుస్తూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతోందని కితాబిచ్చారు.జ్యుడీషియరీ వ్యవస్థ నిర్మాణంలో సానుకూల దృక్పథంతో సాగుతున్నారు. ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు అనేది రాజ్యాంగ బాధ్యత. కోర్టు ఏర్పాటు న్యాయ అవసరమే కాదు, నిబద్ధతతో ఏర్పాటు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జోన్ -1 నిర్మాణం బాగా జరుగుతోంది. జ్యుడీషియరీ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు వెళ్లాల్సి ఉంది. వందేళ్ల అవసరాలకు తగిన విధంగా మౌలిక సౌకర్యాల కల్పన తప్పనిసరి. - సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ఈ ప్రాజెక్టు ఓ గొప్ప అవకాశం : హైకోర్టు భవన నిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ నాయకుల జీవితాల్లో ఇలాంటి సందర్భం అరుదుగా వస్తుందన్నారు. ప్రార్థనా మందిరాల నిర్మాణంలో పాల్గొనడం అరుదుగా వస్తుందని, హైకోర్టు కాంప్లెక్స్ అనేది అన్ని వర్గాల ప్రజలకు ఆలయం వంటిదని వ్యాఖ్యానించారు. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేస్తాయన్న సీఎం, సామాన్య ప్రజలు న్యాయం కోసం చివరగా కోర్టు తలుపు తడతారన్నారు. హైకోర్టు కాంప్లెక్స్ ప్రాజెక్టు చేపట్టడం తనకు, తమ ప్రభుత్వానికి గొప్ప అవకాశంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

# ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది: మోదీ

బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు.ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్కతేల్చి శిక్షిస్తాం: ప్రధాని మోదీఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు వా.×.=., జ.ూా.ూా.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు.

"పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని(ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ పట్ల భయం ఉంటే, మరోవైపు బీజేపీ పట్ల మీకు నమ్మకం ఉంది. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ వారి కమీషన్ల దందా, అవినీతి పట్ల భయం ఉంటే, మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది. ఒకవైపు చొరబాటుదారుల బెడద పట్ల భయం ఉంటే, మరోవైపు రాష్ట్రం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది."ఈ క్రమంలోనే 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 'మహిళా రిజర్వేషన్ల చట్టం'ను అమలు చేసేందుకు అవసరమైన బిల్లులను ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. "ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన సోదరీమణులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. మేము 3 కోట్ల మంది సోదరీమణులను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చాము. ఈ క్రమంలోనే దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో మహిళల పాత్ర మరింత పెరగడం అత్యంత ఆవసరం. అందుకే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేలా మా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే బంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరూ ఈ రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేలా చేయడానికి ప్రస్తుతం కృషి చేస్తున్నాం. అందుకే ఏప్రిల్ 16- 18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాం. మన తల్లులు, సోదరీమణులకు దక్కాల్సిన ఈ హక్కు గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇకపై ఎటువంటి జాప్యం చేయడం సముచితం కాదు. కూచ్ బెహార్ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. జనాభా నియంత్రణలో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, సీట్ల కేటాయింపు విషయంలో ఎటువంటి నష్టాన్ని ఎదుర్కోవు. అందరూ లబ్ధి పొందుతారు.

# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 6) తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్థక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు.ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.జూలై 10 నుంచి జూలై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ.ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెళ్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ నేడు హార్టికల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. గతేడాది (2024 మే నుంచి 2025 మే వరకు) ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు.

# హర్మూజ్ జలసంధి దిగ్బంధనం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం

ఇంధన మార్కెట్లు అతలాకుతలమవుతున్నాయి. చమురు, గ్యాస్ సరఫరా గొలుసులు స్తంభించిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ప్రకంపనలు మొదలయ్యాయి. వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఈ సంక్షోభం ప్రభావం రానున్న రోజుల్లో మరింత తీవ్రం కానుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే భారత్, ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు వేగంగా చర్యలు చేపట్టింది. అమెరికా ఆంక్షల కారణంగా ఏళ్లుగా దూరంగా ఉన్న ఇరాన్ నుంచి మళ్లీ చమురు కొనుగోళ్లను ప్రారంభించింది. ఇది భారత విదేశాంగ విధానంలో ఒక ముఖ్యమైన మార్పుగా కనిపిస్తోంది. భారత్ ఇప్పటికే ఇరాన్ నుంచి 44,000 మెట్రిక్ టన్నుల లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ)ను దిగుమతి చేసుకుంది. ఈ నౌకలు మంగళూరు ఓడరేవుకు చేరుకున్నాయి.ఈ సంక్షోభం కేవలం ఇంధనానికే పరిమితం కాలేదు. ఎరువులు, పెట్రోకెమికల్స్, ఇతర పారిశ్రామిక ముడిసరుకుల రవాణా కూడా నిలిచిపోయింది. దీంతో ఆసియా దేశాల్లో ఇప్పటికే కొరత మొదలైంది. భారత్, చైనా వంటి దేశాల్లోని పెట్రోకెమికల్ పరిశ్రమలు ప్లాస్టిక్స్, టెక్స్‌టైల్స్, ఇతర వినియోగ వస్తువుల తయారీకి అవసరమైన ముడిసరుకుల కొరతను ఎదుర్కొంటున్నాయి. వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ప్రకారం, ఈ సంక్షోభం మూడు నెలలు కొనసాగితే బ్యారెల్ చమురు ధర 170 డాలర్లకు చేరవచ్చని, అదే ఆరు నెలలు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకుంటుందని అంచనా వేస్తున్నారు.వ్యవసాయ రంగంపై కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. సంక్షోభం మొదలైనప్పటి నుంచి కొన్ని రకాల ఎరువుల ధరలు ఏకంగా 50 శాతం పెరిగాయి. ఇది భవిష్యత్తు పంటల దిగుబడి, ఆహార ద్రవ్యోల్బణంపై తీవ్ర ఆందోళనలకు దారితీస్తోంది. గల్ఫ్ ప్రాంతంలో వేలాది నౌకలు, కంటైనర్లు చిక్కుకుపోవడంతో ప్రపంచ వాణిజ్య ప్రవాహాలు దెబ్బతిన్నాయి. ఈ పరిణామాలతో పలు దేశాలు ఇంధన పొదుపు చర్యలు ప్రకటించాయి. మరికొన్ని దేశాలు ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను అన్వేషిస్తూ, అత్యవసర నిల్వలను వాడుకోవడానికి సిద్ధమవుతున్నాయి.

# కేరళలో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది : అమిత్ షా

: కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత కేరళలో ఎన్‌డీఏ ఓట్లు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇది అనువైన సమయమని పేర్కొన్నారు. అయితే, కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమకు మద్దతు అవసరమని షా నొక్కి చెప్పారు. ఎర్నాకుళం జిల్లా కున్నతునాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న షా, ఈ మేరకు వ్యాఖ్యానించారు."ఈ ఎన్నికలు కేవలం ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని తొలగించి ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసమే కాదు. ఇవి కేరళ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు. భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొట్టమొదటి రాష్ట్రం కేరళే. ఇక్కడి యువత ఎంతో ప్రతిభావంతులు, తెలివైనవారు, కానీ వారికి సరైన ఉద్యోగాలు లేవు. ఫలితంగా వారు ఉద్యోగాల కోసం ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండా ఇక్కడే వారికి ఉద్యోగాలు లభించేలా ఒక గొప్ప కేరళను నిర్మించాలని మేము ఆశిస్తున్నాం. ప్రపంచం నలుమూలలా కమ్యూనిస్టు పార్టీ కనుమరుగైపోతోంది. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూడా అంతరించిపోతోంది. నేడు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో యావత్తు దేశం ముందుకు సాగుతోంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో, కేరళ నుంచి వచ్చిన ఓట్లలో 14 శాతం ఎన్‌డీఏ కూటమికి దక్కాయి. కాబట్టి ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది." - అమిత్ షా, కేంద్ర హోం మంత్రిమరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ మార్కిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి, వాటి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. "ప్రధాని మోదీ ప్రతి పేద వ్యక్తికీ 5 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు. అలాగే, జాతీయ రహదారి 66 నిర్మాణానికి అయ్యే ఖర్చులో 100 శాతాన్ని మోదీనే భరిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి విజయన్ భారీ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా, జాతీయ ఆరోగ్య మిషన్ కోసం ప్రధానమంత్రి మోదీ రూ. 600 కోట్లు పంపిస్తున్నారు, కానీ అక్కడ ఫొటోలు పెట్టుకోవడానికి స్థలం లేదన్న సాకుతో దాన్ని మూసివేశారు. నిన్న రాహుల్ గాంధీ వచ్చి పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. కానీ అది కేరళలో కాదు, పాకిస్తాన్‌లో" అని షా వ్యాఖ్యానించారు.మరోవైపు, తిరువనంతపురం బహిరంగ సభలోనూ అమిత్ షా మాట్లాడారు. ఈ సారి కేరళలో తమ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ఎవరు కూడా ప్రజలకు మంచి చేయలేదని, వారంతా అవినీతికి పాల్పడ్డారని షా ఆరోపించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, శబరిమల ఆలయ బంగారు కేసులో నిందితులను జైలులో పెడతామని హామీ ఇచ్చారు. భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే తాము రాజకీయాల్లో ఉన్నామని షా పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు 'బబ్బర్ షేర్' ప్రచారం- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు: రాహుల్ గాంధీ

అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా, ఆయన్ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు."అసోంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్ రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా కాంగ్రెస్ సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే వందరోజుల్లో జుబీన్ గార్గ్ కేసులో విచారణ జరిపి బాధ్యులకు శిక్షపడేలా చూస్తాం. 6 గిరిజన జాతులకు ఎస్టీ హోదా కల్పిస్తాం. తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే మొదటిపని నెలవారీ నగదు బదిలీ కింద ప్రతి మహిళ ఖాతాలో డబ్బు జమ చేస్తాం. చిరు వ్యాపారం చేయాలనుకునే మహిళల ఖాతాలో 50వేలు జమచేస్తాం. కాంగ్రెస్ బబ్బర్ షేర్ ప్రచారం చేస్తున్నాడని మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు'హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందని అన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా, ఆయనపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు."మీ ముఖ్యమంత్రి 24 గంటలూ అర్థం లేని మాటలు మాట్లాడుతూనే ఉంటారు. కాంగ్రెస్ నాయకులు అసోంను విభజించడానికి ఎప్పుడూ చూడలేదు. వారు ఎప్పుడూ ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించలేదు. అయితే, మీ ముఖ్యమంత్రి మాత్రం నిరంతరం రాష్ట్రాన్ని విభజించి, ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. హిమంత బిశ్వ శర్మ అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆయన భారతదేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి కాబట్టే ఇలా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోని 'సింహాలు' తనను జైలులో పెడతారని ఆయనకు తెలుసు."

అసోం ప్రజల ప్రయోజనాల కంటే, కొన్ని కార్పొరేట్ గ్రూపుల లాభం కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాతో సహా కేంద్ర నాయకత్వాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. అసోం వనరులను పారిశ్రామికవేత్తలకు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. "దిల్లీలో కూర్చున్న ఆయన వ్యాపార భాగస్వాములు నరేంద్ర మోదీ, అమిత్ షా మిమ్మల్ని వారి వ్యక్తిగత ఏటీఎంలా మార్చేశారు. మీ భూమిని అంబానీ, అదానీ, బాబా రామ్‌దేవ్‌లకు అప్పగించారు. ఆయన ఈ భూమిని ఉచితంగా ఇవ్వరు. బదులుగా ఈ వ్యక్తులు ఆయనకు తమ మద్దతును అందిస్తున్నారు. ట్రంప్ ట్వీట్ పంపినప్పుడల్లా మోదీ వణికిపోతుంటారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

# కాల్పుల విరమణ ఒప్పందానికి ఇంకా 48 గంటలే మిగిలి ఉంది : ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

ఇచ్చిన 10 రోజుల గడువు కూడా ముగింపుకు చేరుకుందని గుర్తుచేశారు. ఇక ముందుగా కూడా ట్రంప్ ఇరాన్‌కు ఇదే తరహా హెచ్చరికలు జారీ చేశారు. మార్చి 26న ఆయన చేసిన ప్రకటనలో, ఇరాన్ అభ్యర్థన మేరకు తమ దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై జరగాల్సిన దాడులను ఏప్రిల్ 6 వరకు వాయిదా వేశామని వెల్లడించారు. ఆ గడువు ముగియబోతున్న నేపథ్యంలో తాజా అల్టిమేటం ఇవ్వడం గమనార్హం.అమెరికా ప్రకారం, ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. ట్రంప్ స్వయంగా చర్చలు చాలా సానుకూలంగా జరుగుతున్నాయని చెప్పినా, మరోవైపు ఇలాంటి కఠిన హెచ్చరికలు ఇవ్వడం పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా ఉందో సూచిస్తోంది. ఒకవైపు డిప్లమాటిక్ చర్చలు, మరోవైపు యుద్ధ హెచ్చరికలు ఉ ఈ రెండు కలిసి ప్రాంతంలో అనిశ్చితిని పెంచుతున్నాయి. ఇక హర్మూజ్ జలసంధి విషయంలో అమెరికా ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన మార్గంగా ఉన్న ఈ జలసంధిని ఇరాన్ నియంత్రణలో ఉంచడం అంతర్జాతీయంగా ఆందోళనకు కారణమవుతోంది. ఈ మార్గం మూసివేస్తే గ్లోబల్ ఆయిల్ సరఫరాపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా, భౌతికంగా కూడా పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయి. అమెరికాకు చెందిన యుద్ధ విమానాలపై ఇరాన్ దాడులు జరిపినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఫ్-15జు స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానం కూల్చివేత ఘటన చర్చనీయాంశమైంది. ఈ ఘటనలో గల్లంతైన పైలట్ కోసం అమెరికా సైన్యం విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతోంది. అదే సమయంలో, ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ తమ బలగాలు మరో అమెరికా యుద్ధ విమానం, అలాగే రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేశాయని ప్రకటించింది. అయితే ఈ విషయంపై అమెరికా అధికారికంగా పూర్తి స్థాయిలో స్పందించలేదు. పెంటగాన్ మాత్రం ఒక విమానం కూలిపోయినట్లు సమాచారం అందిందని, ఒక సిబ్బందిని రక్షించగలిగామని తెలిపింది.

# ఇరాన్‌లో రికార్డు స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్...

టెహ్రాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత ఇరాన్‌లో విధించిన దేశవ్యాప్త ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్ ఐదో వారంలోకి ప్రవేశించింది. ఇది ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయ స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్‌గా రికార్డు సృష్టించిందని డిజిటల్ మానిటరింగ్ సంస్థ 'నెట్‌బ్లాక్స్' ఆదివారం వెల్లడించింది.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో నెట్‌బ్లాక్స్ చేసిన పోస్ట్ ప్రకారం, ఈ షట్‌డౌన్ వరుసగా 37 రోజులుగా (864 గంటలకు పైగా) కొనసాగుతోంది. ఇంతటి తీవ్రతతో, ఇంత సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ఘటన చరిత్రలో ఇదే మొదటిదని పేర్కొంది. గతంలో మయన్మార్, సూడాన్, కశ్మీర్ వంటి ప్రాంతాల్లో అంతరాయాలతో కూడిన లేదా ప్రాంతీయ షట్‌డౌన్‌లు ఉన్నప్పటికీ, సాధారణ ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఒక దేశం ఇంతకాలం పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉండటం ఇదే తొలిసారి.

జాతీయ తెలుగు దినపత్రిక
తెహల్కా
ప్రతి వార్త సంచలనం



# జగద్గిరిగుట్టను స్థాపించింది సిపిఐ పార్టీనే.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే సిపిఐ పార్టీ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అలాగే సిపిఐ చేసిన పోరాటాలను ప్రచారం చేయడానికి నిర్వహిస్తున్నటువంటి ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు జగద్గిరిగుట్టలోని బీరప్ప నగర్ మరియు దేవమ్మ బస్తిలో గల్లి గల్లి తిరుగుతూ సిపిఐ చేసిన కార్యక్రమాలను మరియు ప్రజా సమస్యలను వివరించే కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా సిపిఐ పార్టీ కొన్ని లక్షల ఎకరాలను భూములు లేని పేద వాళ్లకు పంచిన చరిత్ర సిపిఐ కె ఉన్నదని దున్నేవానికే భూమి అనే నినాదంతో భూ పోరాటాలను నిర్వహించి ఇండ్లు లేని నిరుపేదలను సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలను పాతి గుడిసెలను వేయించిన చరిత్ర కేవలం సిపిఐ పార్టీకే ఉన్నదని అన్నారు. అలా గుడిసెలు వేయించిన ప్రాంతమే నేటి జగద్గిరిగుట్ట అని అన్నారు. ఈ జగద్గిరిగుట్ట నేడు మినీ ఇండియా గా విరాజిల్లుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు మరియు రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నరు అంటే దానికి కారణం గతంలో సిపిఐ చేసిన పోరాటాల వల్లనే ఇది సాధ్యమైందని కొనియాడారు. జగద్గిరిగుట్టలో కొత్తగా వచ్చిన వారికి ఈ చరిత్ర తెలియదనీ అలాంటి చరిత్రను




తెలియజేయడానికి ఈకార్యక్రమం ఉపయోగపడుతుందని అదే విధం గా అన్ని బస్తీలలో మరోసారి సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని కావున ప్రజలందరూ తమ సమస్యలను సిపిఐ పార్టీకి తెలియజేస్తే రానున్న రోజుల్లో పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ పాదయాత్ర సందర్భంగా బస్తీలలోని అనేక మంది ప్రజలు తమ తమ అభిప్రాయాలను పార్టీ నాయకులకు చెబుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శికే స్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, సహయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, న్యాయవాది సత్యనారాయణ, శాఖ కార్యదర్శులు సహదేవ రెడ్డి కే వెంకటేష్, వీరస్వామి కొండయ్య, రాజు నాగేశ్వరి చంద్రయ్య బాలరాజు ఇమామ్ సామెల్ ఆశయ పీటంపాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి.

**ఎల్.బి.నగర్,ఏప్రిల్ 05,తెహెల్కా మురళీమోహన్ గౌడ్.** బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి,ఎల్.బి.నగర్‌లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారు.ఈ సందర్భంలో వారికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను.బడుగు,బలహీనవర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు.గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,పరిపాలన నిపుణుడు అయిన ఆయన,జాతీయ నాయకుడిగా,పార్లమెంట్ సభ్యుడిగా,కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు.ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారు.అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడాల రమేష్,చింతల రవికుమార్,నర్సింహా,ప్రకాష్ పాల్గొన్నారు



# ఏసు క్రీస్తు పునరుత్థాన ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 05,తెహల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన క్రీస్తు పునరుత్థాన ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈస్టర్ యేసుక్రీస్తు పునరుత్థానాన్ని (చనిపోయి తిరిగి లేవడం) జరుపుకునే పవిత్రమైన పండుగ.ఇది ఆశ,నూతన జీవితం మరియు దేవుని ప్రేమకు చిహ్నం.మరణంపై జీవం సాధించిన విజయానికి ప్రతీకగా,ఈస్టర్ విశ్వాసులకు కొత్త నిరీక్షణను, సంతోషాన్ని మరియు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని ఇస్తుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ మరియు పలువురు క్రైస్తవ సభ్యులు డాక్టర్.కె.వి.ఎన్.జాకబ్,దేవానంద్,బి.వి.ప్రసాద్,సురేష్, ఎపాఫ్రా,ఏసుపాదం,సుదర్శన్,ఎన్.రంగారావు,జోసఫ్,సన్నీ,ఇస్సాకు,జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి అంకితమైన మహానేతకు ఘన నివాళులు..!

**ఎల్బీనగర్,నాగోల్, ఏప్రిల్ 05,తేహల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** స్వాతంత్ర సమరయోధుడు, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, మన నాగోల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దప్పు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నాగోల్ మాజీ సర్పంచ్ పోచమ్మ దేవాలయ చైర్మన్ గోల్కొండ మైసయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి నాగోల్ సుజాత హోటల్ చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సేవామార్గం మన అందరికీ స్ఫూర్తిదాయకం. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలనే ఆయన ఆశయం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది. అలాంటి మహానుభావుని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుదాం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దప్పు పోచయ్య దప్పు లక్ష్మయ్య సగ్గుశంకర్ సగ్గు రమేష్ పంగ వెంకటేష్ దప్పు తిరుమలేష్ కొమ్ము శ్రీశైలం మరియు సంఘ ఉపాధ్యక్షులు సగ్గు వేణుగోపాల్ ముఖ్య సలహాదారు దప్పు విజయకుమార్ దప్పు



ధనరాజ్ సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి చిత్రం విజయకుమార్ సంఘ ఉప ప్రధాన కార్యదర్శి గట్టు హరినాథ్, మరియు కమిటీ సభ్యులు దప్పు వెంకటేష్, దప్పు నవీన్, పిల్లాయిపల్లి సాయి పిలయిపల్లి హేమంత్, పాల్గొన్నారు.

# జిల్లా పేరును జాతీయ స్థాయిలో తీసుకెళ్లాలి.

### మునిసిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** స్థానిక ప్రశాంతి స్కూల్ ఆవరణలో స్టాండర్డ్ షీటుర్యు కరాటే డో ఇండి యా గ్రాండ్ మాస్ట ర్ పబ్బతి బాల రాజు మాస్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి




కరాటే పోటీలు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి తులుగా మునిసిపల్ చైర్మన్ తంగ ళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్,టోర్న మెంట్ స్పాన్సర్ బ్లాక్ బెల్ట్,కౌన్సి లర్ జాలిగం విఘ్నేష్ విచ్చేసి విజే తలకు మెడల్స్ సర్టిఫికెట్లు అంద జేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. కరాటే ఆత్మ రక్షణకు ఎంతో అవసరమని ఇందులో అమ్మాయిలు ఎక్కువగా ఉండడం చాల సంతో షమని మేము కూడా బాలరాజు మాస్టర్ శిష్యులమే అని తెలపడం జరిగింది. ఒక బ్లాక్ బెల్ట్ మరియు నేషనల్ మెడలిస్ట్ ఈరోజు కౌన్సిల ర్ అవడం చాల సంతోషమని బా లరాజు మాస్టర్ విఘ్నేష్ ని అభి నందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ పి బాలరాజు,మాస్టర్లు వెంకట్, పవన్,యాదగిరి,ముత్యాలు,సుదర్శన్,మచ్చగిరి,వినోద్,జంగయ్య, చెన్నకేశవులు,నర్సింహా,రాజు, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలు పూలమాలవేసి నివాళులర్పించిన మాధవరం రంగారావు.




**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 5** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషి చేసినటువంటి వ్యక్తి, అంటరాని తనం రూపుమాపుటకు అహర్నిశలు శ్రమించినటువంటి మహోన్నత వ్యక్తి, బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలోనీ వారి విగ్రహానికి పూలమాలవేసి, స్వీట్లు పంచి, నివాళులు అర్పించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ యొక్క కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల బద్రయ్య, అల్వాల్ గిరిబాబు, ప్రవీణ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, విక్రమ్, మధు, బాబు, యశ్వంత్, శ్రీనివాస్ సాగర్, రామ్మూర్తి, శైలజ, కుమార్, సోమయ్య, నర్సింలు, రవీందర్, శ్రీధర్, అనిల్, సంపత్, వెంకటేష్, నరహరి, యాదగిరి, మోహన్ చారి,సంతోష్,పింటూ,సతీష్,హరీష్, వినయ్, నవీన్, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలు పూలమాలవేస నివాళులర్పించిన మాధవరం రంగారావు.



**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 5** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషి చేసినటువంటి వ్యక్తి, అంటరాని తనం రూపుమాపుటకు అహర్నిశలు శ్రమించినటువంటి మహోన్నత వ్యక్తి, బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలోనీ వారి విగ్రహానికి పూలమాలవేసి, స్వీట్లు పంచి, నివాళులు అర్పించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ యొక్క కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల బద్రయ్య, అల్వాల్ గిరిబాబు, ప్రవీణ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, విక్రమ్, మధు, బాబు, యశ్వంత్, శ్రీనివాస్ సాగర్, రామ్మూర్తి, శైలజ, కుమార్, సోమయ్య, నర్సింలు, రవీందర్, శ్రీధర్, అనిల్, సంపత్, వెంకటేష్, నరహరి, యాదగిరి, మోహన్ చారి,సంతోష్,పింటూ,సతీష్,హరీష్, వినయ్, నవీన్, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

### బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కు మార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా భువన గిరి పట్టణం లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవె న్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి,ఎమ్మా ర్వో జగన్మోహన్ ప్రసాద్,జిల్లా గ్రం థాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మా ర్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ప్రజా సంఘాల నాయకులు, కౌన్సి లర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి -- మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్.

**ఎల్బీనగర్, సాహెబ్ నగర్, ఏప్రిల్ 05, తెహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్** భారత మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సాహెబ్ నగర్ లో సాహెబ్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొని డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాహెబ్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులు జగన్మోహన్, ఉపాధ్యక్షులు యంజాల బిక్షపతి, పారంద యాదయ్య కోశాధికారి కొంగర మహేష్, నరేష్, జంగయ్య, బాబు, పి.కృష్ణ తదితరులున్నారు.

## అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రావు.సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రావు 119వ జయంతిని పురస్కరించు కొని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో పూలమాలలు వేశారూ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... ఆ మహనీయుని స్ఫూర్తి చిరస్మర ణీయమని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కా ర్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య,బందెల ఎల్లయ్య, వ నం రాజు,వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుక లో పాల్గొని చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ






**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 5** మియాపూర్‌లో ఘనంగా చలివేంద్రం ప్రారంభం మరియు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక ముఖ్యఅతిథిగా విచ్చేసిన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మియాపూర్ డివిజన్ పరిధిలోని రాజారామ్ కాలనీలో రఘునాథ్ రావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మరియు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో, ఉప్పలపాటి శ్రీకాంత్, శ్రీనివాస్ యాదవ్, చంద్రకాంత్ పాల్గొన్నారు. అనంతరం భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి 118వ జయంతిని పురస్కరించుకుని, ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వేసవిలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రఘునాథ్ రావు ని అభినందించారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఈ కఠినమైన ఎండల్లో ప్రజలకే కాకుండా, మూగజీవాలకు మరియు పక్షులకు కూడా మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రాజారామ్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యం లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లా డుతూ... దళిత వర్గాల ఆశాజ్యోతి సమతా వది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఉప ప్రధా నిగా రక్షణమంత్రిగా జీవితమంతా దేశ సేవకు అంకితం చేసి దశాబ్దా ల తరబడి పదవులు నిర్వహించి న వారందరూ ఉన్నా కూడా చరిత్ర గతిని శాసించినటువంటి నవభా రత నిర్మాణంలో నాలుగు దశాబ్దా లు కృషి చేసినటువంటి బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేంద ర్ గుప్తా,సుర్వే శ్రీనివాస్ గౌడ్, కోళ్ల బిక్షపతి,దుర్గపత్తి లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి మేడికోటేష్,కౌన్సి లర్లు బండారు స్వర్ణలత,తుమ్మల యాస్మిన్,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణాచారి,కొలిచెలిమ మల్లికార్జున్,కానుకుంట్ల రమేష్, దాసరి స్వామి,యంజాల మల్లిక, ఎదగాని సంతోష్,కలకొండ రాము తాడూరి రాజ్ కుమార్,కోళ్ల పరమే ష్,ముత్యాల సాయికిరణ్,జేరిపో తుల భరత్ కుమార్,కారుపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# విలయం తప్పదా..? ఇరాన్ అణుకేంద్రంపై మరోసారి యూఎస్ - ఇజ్రాయెల్ దాడులు..

ఇరాన్ అణు కేంద్రంపై జరిగిన దాడులపై ఆ దేశం ఆందొళన వ్యక్తం చేసింది. బుషెహర్ అణు కర్మాగారాన్ని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడులపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఐక్యరాజ్యసమితికి లేఖ రాశారు. మరోవైపు మౌలిక సదుపాయాలను నాశనం చేస్తామంటూ డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన గడువు ముంచుకొస్తుంది. ఆ విషయాలను ఆ స్టోరీలో తెలుసుకుందాం..పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింత ముదిరాయి. ఇరాన్‌లోని కీలకమైన బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం లక్ష్యంగా అమెరికా ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడులను ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితికి ఒక అధికారిక లేఖ రాస్తూ.. ఈ దాడులు కేవలం ఇరాన్‌కే కాకుండా మొత్తం ప్రాంతానికే పెను ప్రమాదమని హెచ్చరించారు. టెలిగ్రామ్ వేదికగా తన లేఖను పంచుకున్న అరాఘ్చి.. అణు కేంద్రం సమీపంలో దాడులు జరగడం వల్ల రేడియోధార్మిక కాలుష్యం వెలువడే ప్రమాదం ఉందని తెలిపారు. దీనివల్ల తీవ్రమైన మానవ, పర్యావరణ పరిణామాలు సంభవిస్తాయని ఆయన నొక్కి చెప్పారు. "క్రియాశీలకంగా ఉన్న అణు కేంద్రానికి సమీపంలో ఈ దాడులు జరగడం భరించలేని పరిస్థితి. ఇది రేడియోధార్మిక విడుదల ద్వారా మొత్తం ప్రాంతాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్య" అని అరాఘ్చి ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ నివేదిక ప్రకారం.. శనివారం ఉదయం బుషెహర్ ప్లాంట్ సమీపంలోకి దూసుకొచ్చిన క్షిపణి కారణంగా ఒక భద్రతా సిబ్బంది మరణించారు. ఈ దాడిలో ప్రధాన ప్లాంట్‌కు నష్టం వాటిల్లనప్పటికీ, ఒక సహాయక భవనం ధ్వంసమైంది. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగలేదని అధికారులు



స్పష్టం చేశారు. రష్యా సహకారంతో నడుస్తున్న ఈ బుషెహర్ కేంద్రం.. తక్కువ-సుసంపన్నమైన యురేనియంను ఉపయోగించి సుమారు 1,000 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ఇరాన్ ఇంధన అవసరాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన హెచ్చరికల పదును పెంచారు. హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల గడువుతో కూడిన మూడవ అల్టిమేటం జారీ చేశారు. "ఇరాన్‌లో మిగిలి ఉన్న మౌలిక సదుపాయాలను నాశనం చేయడం అమెరికా సైన్యం ఇంకా మొదలుపెట్టనే లేదు" అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా హెచ్చరించారు. మున్ముందు వంతెనలు, విద్యుత్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు ఉండవచ్చని ఆయన సంకేతాలిచ్చారు.ఇదే సమయంలో తన పైలట్ కుమారుడు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేసిన ఒక అమెరికా మహిళను ఇరాన్ ప్రభుత్వం మందలించడం చర్చనీయాంశమైంది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా గత నెల రోజులుగా అమెరికా-ఇజ్రాయెల్ దళాలు వరుస దాడులు చేస్తున్న నేపథ్యంలో, తాజా ఘటనలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి.

# సాహసోపేతమైన 'మిషన్ ఇంపాజిబుల్' ఆపరేషన్ సక్సెస్.. అమెరికన్ అధికారి ఎలా సేఫ్ అయ్యాడు..?

అమెరికా సైన్యం ఇరాన్ లోపల అత్యంత ప్రమాదకరమైన, సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్‌ను నిర్వహించింది. శనివారం (ఏప్రిల్ 04) రాత్రి, అమెరికా ప్రత్యేక కార్యకలాపాల దళాలు ఇరాన్‌లో చిక్కుకుపోయి, గల్లంతైన ఒక వైమానిక దళ అధికారిని సురక్షితంగా రక్షించాయి. ఈ మొత్తం మిషన్‌లో రెస్క్యూ బృందంలోని ఏ సభ్యుడూ గాయపడలేదు.అమెరికా సైన్యం ఇరాన్ లోపల అత్యంత ప్రమాదకరమైన, సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్‌ను నిర్వహించింది. శనివారం (ఏప్రిల్ 04) రాత్రి, అమెరికా ప్రత్యేక కార్యకలాపాల దళాలు ఇరాన్‌లో చిక్కుకుపోయి, గల్లంతైన ఒక వైమానిక దళ అధికారిని సురక్షితంగా రక్షించాయి. ఈ మొత్తం మిషన్‌లో రెస్క్యూ బృందంలోని ఏ సభ్యుడూ గాయపడలేదు. అయితే ప్రమాదంలో గాయపడిన అధికారిని చికిత్స కోసం నేరుగా కువైట్‌కు తరలించారు.ఏప్రిల్ 3వ తేదీ శుక్రవారం నాడు ఇరాన్ ఒక అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ విమానాన్ని కూల్చివేసింది. ఆ జెట్ కూలిపోయిన తర్వాత సిబ్బందిలోని ఇద్దరూ బయటకు దూకేశారు. పైలట్‌ను వెంటనే రక్షించారు. కానీ ఆయుధ వ్యవస్థల అధికారి శత్రు భూభాగంలో చిక్కుకుపోయాడు. అతను కేవలం ఒక పిస్టల్‌తో దాదాపు ఒక రోజు పాటు దాక్కున్నాడు. ఈ సమయంలో, అతడిని కనుగొనడానికి ఇరాన్ సైన్యం ఆ ప్రాంతమంతటినీ దిగ్బంధించింది. స్థానికులకు బహుమతులు కూడా ప్రకటించింది. అయితే, జెట్ కూలిపోయిన ప్రాంతంలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు ఆ అధికారి దాక్కునేందుకు సహాయపడ్డాయి.ఇరాన్‌లో చిక్కుకున్న అధికారిని రక్షించడానికి పలువురు అమెరికా సైనిక



అధికారుల మధ్య పోటీ నెలకొంది. చివరికి ఈ మిషన్ కోసం వందలాది మంది అమెరికా కమాండోలను ఎంపిక చేశారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, ఈ ఆపరేషన్‌లో వందలాది ప్రత్యేక కార్యకలాపాల దళాలతో పాటు, డజన్ల కొద్దీ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, సైబర్, అంతరిక్ష, ఇతర నిఘా సామర్థ్యాలను ఉపయోగించారు. ఇరాన్‌లో చిక్కుకున్న అమెరికన్ అధికారి ఒక బీకన్, సురక్షిత కమ్యూనికేషన్ పరికరాన్ని ఉపయోగించి సహాయక బృందంతో సంప్రదింపులు జరిపారు. అమెరికన్ కమాండోలు ఆ అధికారిని సమీపించగానే, భారీ కాల్పులు జరిగాయి. సహాయక చర్యలను సులభతరం చేయడానికి, వారిని దూరంగా ఉంచడానికి, అమెరికన్ యుద్ధ విమానాలు ఆ అధికారి ఉన్న ప్రదేశానికి సమీపంలో కదులుతున్న ఇరాన్ సైనిక వాహన శ్రేణులపై బాంబులు వేశాయి.ఈ మిషన్‌లో సీఐఏ కూడా కీలక పాత్ర పోషించింది. 'మిషన్ ఇంపాజిబుల్' ఆపరేషన్ ద్వారా, ఆ సంస్థ స్థానిక పౌరులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి సహాయపడింది, ఇది ఆపరేషన్ విజయానికి దారితీసింది. ఆపరేషన్ చివరి దశలలో ఒక పెద్ద సాంకేతిక సమస్య తలెత్తింది. రెస్క్యూ బృందం, అధికారులను తీసుకువెళ్తున్న రెండు రవాణా విమానాలు ఒక మారుమూల ఇరాన్ స్థావరంలో చిక్కుకుపోయాయి. కమాండర్లు త్వరితగతిన నిర్ణయం తీసుకుని మూడు కొత్త విమానాలను పంపారు. పాత, దెబ్బతిన్న విమానాలు ఇరాన్ చేతుల్లోకి వెళ్లకుండా వాటిపై బాంబులు వేశారు. తదనంతరం, సైనిక సిబ్బంది అందరినీ, రక్షించిన అధికారిని సురక్షితంగా తరలించారు.

# హైదరాబాద్‌లో ఘోరం.. స్కూటీని ఢీకొట్టి కిలోమీటర్ ఈడ్చుకెళ్లిన డీసీఎం.. మహిళ మృతి

హైదరాబాద్ ఐటీ హబ్ మాదాపూర్‌లో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ డీసీఎం వాహనం స్కూటీపై వెళుతున్న దంపతులను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూటీ వెనుక కూర్చున్న మహిళ వాహనం కింద చిక్కుకోగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా దాదాపు కిలోమీటర్ దూరం ఈడ్చుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో హనియా ఆయేషా (22) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త అబ్దుల్ బాసిత్ (26) తీవ్రంగా గాయపడ్డాడు.పోలీసుల వివరాల ప్రకారం కేరళకు చెందిన ఈ దంపతులు నగరంలోని మలబార్ గోల్డ్ స్టోర్‌లో పనిచేస్తున్నారు. శనివారం రాత్రి కూకట్‌పల్లిలో సినిమా చూసి తిరిగి మహేశ్వరంలోని తమ ఇంటికి వెళ్తుండగా మైండ్‌స్పేస్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. డీసీఎం ఢీకొన్న వేగానికి అబ్దుల్ బాసిత్ రోడ్డు పక్కన పడిపోగా, ఆయేషా స్కూటీతో పాటు డీసీఎం కింద చిక్కుకుంది. వాహనం కింద నుంచి మంటలు, అరుపులు వస్తున్నా డ్రైవర్ వాహనాన్ని ఆపలేదు. ఇది గమనించిన స్థానికులు, ఇతర వాహనదారులు డీసీఎంను వెంబడించి అడ్డుకున్నారు. వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారవ్వగా, క్లీనర్‌ను పట్టుకున్న జనం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయేషా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అబ్దుల్ బాసిత్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఉన్న ఈ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

తెహల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# మూత్రపిండం.. మధుమేహ గండం!

## - డయాబెటిక్ కిడ్నీ డిసీజ్



మధుమేహం.. ప్రధానంగా జీవనశైలి వ్యాధి. అన్ని వయసుల వారిలోనూ డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి. ప్రపంచంలోనిమధుమేహ రోగులలో 17 శాతం మన దగ్గరే ఉన్నారు. కాబట్టే,భారత్ 'ప్రపంచ మధుమేహ రాజధాని'గా మారిపోయింది. ఇండియన్ క్రానిక్ కిడ్నీ డిసీజ్ (ఐసీకేడీ) తాజా అధ్యయనం ప్రకారం..క్రానిక్ కిడ్నీ వ్యాధి (సీకేడీ)కి ప్రధాన కారణం డయాబెటిక్ కిడ్నీ డిసీజ్.దీర్ఘకాలిక మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధి కేసులలో డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ వాటా 24.9 శాతం. దీన్నే 'డయాబెటిక్ నెఫ్రోపతి' అనీ అంటారు. ఈ సమస్యతో బాధపడుతున్న రోగులు మూత్రంలో ప్రొటీన్లను కోల్పోతారు. సత్వరమే చికిత్స అందకపోతే కిడ్నీలు విఫలమయ్యే ప్రమాదం ఉంది.వివిధ ఆరోగ్య సమస్యల వల్ల పాడైపోయిన మూత్రపిండాలు.. సమర్థంగా రక్తాన్ని వడ బోయలేని పరిస్థితే 'క్రానిక్ కిడ్నీ డిసీజ్'. దీనివల్ల శరీరంలోని ద్రవాలు (ఫ్లూయిడ్స్), రక్తంలోని వ్యర్థాలు బయటికి వెళ్లలేవు. ఒంట్లోనే పేరుకుపోతాయి. ఈ పరిస్థితి మరిన్ని ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రత్యేకించి మధుమేహ రోగుల్లో కిడ్నీల పనితీరు మందగించడాన్ని 'డయాబెటిక్ కిడ్నీ డిసీజ్'గా పేర్కొంటారు. రక్తంలో నియంత్రించలేనంతగా చక్కెర స్థాయులు (హైపర్‌గ్లైసీమియా) ఉన్నవారిలో, అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) పీడితుల్లో, ధూమపాన ప్రియుల్లో, అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బంది పడుతున్నవారిలో, ఊబకాయులలో, డయాబెటిస్-కిడ్నీ వ్యాధులు వారసత్వం ఉన్న మధుమేహ రోగులలో.. ఈ ముప్పు ఎక్కువ. కాకపోతే, తొలిదశలో ఎలాంటి లక్షణాలూ బయటపడవు. అంతా సాధారణంగానే అనిపిస్తుంది. వ్యాధి ముదురుతున్న సమయంలో.. ఆకలి మందగించడం, వికారం, వాంతులు, ఎంతకూ తగ్గని దురద, అలసట ఇబ్బంది పెడతాయి.రక్తపోటు (బీపీ) నియంత్రణ అసాధ్యం అవుతుంది. ప్రొటీన్లను కోల్పోతూ ఉండటం వల్ల నురగలా వచ్చే మూత్రంబీ పాదాలు, మడమలు, చేతులు, కండ్లు తదితర భాగాల్లో వాపుబీ రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పడి పోవడం (హైపోగ్లైసీమియా), శ్వాస మంద కొడిగా సాగడం.. రుగ్మత ప్రధాన లక్షణాలు. ఎప్పుడో కానీ డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ చిక్కులు బయటపడవు. క్రమంగా శరీర కణజాలంలో ద్రవాలు నిండిపోవడం (ఫ్లూయిడ్ రిటెన్షన్), రక్తంలో పొటాషియం పెరగడం (హైపర్‌కెలీమియా), గుండె, మెదడు, కండ్లు, కాళ్లకు సంబంధించిన రక్త నాళాలు దెబ్బతినడం.. మొదలవుతుంది. ఈ ప్రభావాల మూలంగా గుండెపోటు, పక్షవాతం, చూపు తగ్గడం, పాదాల్లో అల్సర్లు లాంటి సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ పడిపోతుంది, ఎముకలు బలహీనపడతాయి. కిడ్నీలు తీవ్రంగా దెబ్బతింటాయి. డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి తప్పనిసరి అవుతుంది.

**తొలిదశలోనే గుర్తిస్తే..** మధుమేహ సమస్యను తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స తీసుకోవడమే డయాబెటిస్ కిడ్నీ డిసీజ్ నివారణకు ఏకైక మార్గం. సమస్య తీవ్రత తెలుసుకోవడానికి మూడు పరీక్షలు అందుబాటులో ఉన్నాయి.

1. సీరం క్రియాటినైన్ రక్త పరీక్ష/ ఎస్టిమేటెడ్ గ్లోమెర్యులార్ ఫిల్ట్రేషన్ రేట్ (ఈజీఎఫ్ఆర్).
2. ప్రొటీన్లు, రక్తకణాలు మూత్రం నుంచి బయటికి వెళ్తున్నాయనేది నిర్ధారించేందుకు మూత్రపరీక్ష.
3. కిడ్నీల పరిమాణం, ఇతర అంశాలు తెలుసుకోవడానికి అల్ట్రాసౌండ్ ఇమేజింగ్.

డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ ముప్పు ఉన్నవాళ్లు మూడు నుంచి ఆరు నెలలకు ఒకసారి షుగర్, కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి. డయాబెటిస్ లేనివాళ్లయితే.. కిడ్నీల్లో సమస్యల నిర్ధారణకు ఏడాదికోసారి పరీక్షలు చేయించుకుంటే సరిపోతుంది. వీటితోపాటు రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. ప్రతినెలా బీపీ పరీక్షలు తప్పనిసరి. అధిక రక్తపోటు ఉన్నట్టయితే తగిన చికిత్స తీసుకోవాలి. కిడ్నీ డాక్టర్లు, జనరల్ ఫిజీషియన్ల సిఫారసు లేకుండా పెయిన్ కిల్లర్లు, మందుల దుకాణాల్లో నేరుగా అమ్మే (ఓవర్ ద కౌంటర్) మాత్రలు వేసుకోవద్దు. ఆరోగ్యకరమైన బరువు ఉండేలా చూసుకోవాలి. తక్షణం ధూమపానం మానేయాలి. ఈ అలవాటు కిడ్నీలకు తీవ్ర హానిచేస్తుంది. అప్పటికే శరీరంలో ఏవైనా సమస్యలు ఉంటే మరింత చేటు కలిగిస్తుంది. ఉప్పు వాడకం తగ్గించుకోవాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలని సూచించింది. కానీ భారతదేశంలో కనీసం 10 నుంచి 12 గ్రాముల ఉప్పు వాడుతున్నారని అంచనా. ఊరగాయలు, బిర్యానీలు, వీధుల్లో అమ్మే చిరుతిండ్లు, శీతలీకరించిన ఆహారాల వల్ల ఉప్పు పరిమాణం ఇంకా పెరుగుతున్నది. ఉప్పును పరిమితం చేయగలిగితే.. డయాబెటిక్ కిడ్నీ డిసీజ్ బాధితుల్లో శరీరంలో ఫ్లూయిడ్ రిటెన్షన్ సమస్య ఏర్పడకుండా చూడవచ్చు. దీంతో వ్యాధి మరింత తీవ్రం కాకుండా ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటాన్ని అడ్డుకుంటుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఉప్పు ఎక్కువగా తీసుకునే డయాబెటిక్ రోగుల్లో యూరిక్ ఆమ్లం రాళ్లు ఏర్పడే ముప్పు ఎక్కువ. పైగా మూత్రనాళ ఇన్ఫెక్షన్ బారినపడే ప్రమాదమూ ఉంది. దీంతో కిడ్నీల మీద భారం పెరుగుతుంది.

**చికిత్స ఇలా..** డయాబెటిక్ కిడ్నీ డిసీజ్.. రోజురోజుకూ తీవ్రమయ్యే వ్యాధి. వివిధ చికిత్సలు వ్యాధి తీవ్రతను తగ్గిస్తాయి. దాంతోపాటు చక్కెర స్థాయులను అదుపులో ఉంచుతాయి. ప్రత్యేకించి, యాంజియోటెన్సిన్ రిసెప్టర్ బ్లాకర్స్ (ఏఆర్‌బీస్), ఏసీఈ ఇన్హిబిటర్స్ లాంటి ఔషధాలతో చికిత్స చేయించుకోవాలి. ఇవి మూత్రంలో ప్రొటీన్లు వెళ్లిపోవడాన్ని నివారిస్తాయి. రక్త పోటును అదుపులో ఉంచుతాయి. ఇంకా, ఎస్‌జీఎల్‌టీ2 ఇన్హిబిటర్స్ లాంటి ప్రొటీన్ల నష్టాన్ని తగ్గించే కొత్త ఔషధాలను కూడా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫినెరెనాన్ అనే ఔషధం కూడా మూత్రం ద్వారా ప్రొటీన్లు నష్టపోకుండా నిరోధిస్తుందని నిర్ధారణ అయ్యింది. కాబట్టి, భయపడాల్సిన పన్లేదు.

# ఆ లక్షణాలు ఉంటే..


మా పాప వయసు ఆరేండ్లు. ఏడాదికాలంగా తరచూ పొట్టలో నొప్పి అంటూ ఏడుస్తుంది. కాసేపటికే తగ్గిపోయిందని చెబుతుంది. పిల్లల డాక్టర్లను సంప్రదించాం. పొట్ట స్కాన్ కూడా చేయించాం. ఎలాంటి సమస్యాలేదని నిర్ధారించారు. ఇది ప్రమాదకరమా? బడి వయసు పిల్లల్లో పొట్టనొప్పి సాధారణమే. చాలాసార్లు ఎలాంటి కారణమూ ఉండకపోవచ్చు. పేగుల్లో చలనం వల్ల నొప్పిగా అనిపించవచ్చు. అదీ కాసేపే. ఆ ఒక్కటీ తప్పించి ఏ ఇబ్బందీ ఉండదు. ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులుగా మనం.. పిల్లల దినచర్యను గమనించాలి. మలబద్ధకం ఉందేమో తెలుసుకోవాలి. మల విసర్జన సాఫీగా జరుగుతున్నదా లేదా అనేది కనుక్కోవాలి. అజీర్తి లక్షణాలు ఉంటే ఆహారంలో మసాలాలు తగ్గించాలి.పోషకాహారం ఇవ్వాలి. బయటి తిండి దూరం పెట్టాలి. ప్రత్యేకించి అమ్మాయిల్లో యూరిన్ ఇన్ఫెక్షన్ కూడా పొట్టనొప్పికి ఓ కారణమే. అదే సమయంలో బిడ్డ పెరుగుదల ఎలా ఉందన్నదీ విశ్లేషించుకోవాలి. అన్నీ సాధారణంగా ఉంటే ఆందోళన అవసరం లేదు. ముందు జాగ్రత్తగా నిపుణుల సిఫారసుతో కొన్ని పరీక్షలు చేయిస్తే సరిపోతుంది. బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, రక్తహీనత, కామెర్లు, కీళ్లనొప్పులు, మూత్రంలో మంట, దీర్ఘకాలిక విరేచనాలు, మలంలో రక్తం.. తదితర లక్షణాలు ఉంటే మాత్రం వెంటనే నిపుణులను సంప్రదించాలి.

# ఎనిమిదేండ్లకే కళ్లజోడా?



మా బాబు వయసు ఎనిమిదేండ్లు. తరచూ కండ్లలో నీళ్లు కారుతూ ఉంటాయి. కళ్లు రుద్దుకుంటాడు. కంటి పరీక్షలు కూడా చేయించాం. ఎలాంటి సమస్యలూ లేవని చెప్పారు. కళ్లజోడు వాడమంటున్నారు. కొవిడ్ సమయం నుంచీ మా వాడికి కంప్యూటర్ బాగా అలవాటైంది. సెల్‌ఫోన్ కూడా ఉపయోగిస్తాడు.ఈ వ్యసనంతో కంటి సమస్యకు సంబంధం ఉందా? పరిష్కారం చెప్పగలరు. మీరు ఒకసారి పీడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం. వైద్యుడి సలహా ప్రకారం.. అవసరమైతే కళ్లజోడు వాడండి. నిజమే, కొవిడ్ లాక్‌డౌన్ చాలా జీవితాలను మార్చేసింది. మన అలవాట్లు, అభిరుచులలోనూ చాలా తేడాలు వచ్చాయి. ముఖ్యంగా కంటికి విపరీతమైన శ్రమ పెరిగింది. ఫలితంగా నేత్ర వ్యవస్థపై ఒత్తిడి అధికమైంది. మీ బిడ్డకు తలనొప్పి, తలనొప్పితో పాటు వాంతులు కావడం తదితర సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఉంటే ఆ విషయం వైద్యులతో చెప్పండి. మరిన్ని పరీక్షల ద్వారా సమస్య మూలాలను నిర్ధారిస్తారు. డిజిటల్ డివైజెస్ ఎంత ఎక్కువ వాడితే అంత ప్రమాదకరం. కాకపోతే ఈ ఉపకరణాలు చదువులలో అనివార్యం అవుతున్నాయి కాబట్టి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గంటలకొద్దీఉపయోగించడం మంచిది కాదు. మధ్యలో బ్రేక్ ఇవ్వాలి. ప్రతి ఇరవై నిమిషాల తర్వాత.. ఓ ఇరవై సెకన్ల పాటు కంటికి విశ్రాంతి అవసరం. పిల్లల కోసం ఇ-బుక్స్ స్థానంలో సాధారణ పుస్తకాలు ఎంచుకోవచ్చు. తెర పెద్దగా ఉన్న పరికరాలు కండ్లకు ఎక్కువ శ్రమ కలిగించవు. ట్యాబ్‌లు, సెల్‌ఫోన్‌లకు అతుక్కుని కూర్చోవడం, అలా కూర్చున్నప్పుడు ఏదో ఓ జంక్ ఫుడ్ తినేయడం వల్ల.. ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. ఇ-గేమ్స్ పుణ్యమాని మైదానంలో ఆడుకునే అలవాటు తగ్గిపోయింది. పిల్లల్లో ప్రవర్తనకు సంబంధించిన సమస్యలు కూడా కనిపిస్తున్నాయి. ఎలక్ట్రానిక్ తెరలే ప్రపంచం అనుకుంటున్న పిల్లలకు.. పుస్తకాలు, సంగీతం, మైదాన క్రీడలు మొదలైన ఉత్తమాభిరుచులను పరిచయం చేయడం ద్వారా.. గ్యాడ్జెట్స్ వాడకం వ్యసనం స్థాయికి వెళ్లకుండా అడ్డుకోవచ్చు.

# మీ పిల్లలు బరువు పెరగట్లేదా? ఇవి తినిపించండి



చాలామంది పిల్లలు భోజనం సరిగా తినరు. తినుబండారాలనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు. దీంతో బరువు పెరగకపోగా సన్నగా తయారవుతారు. ఇంకొందరు పిల్లలేమో ఎంత తిన్నా బరువు పెరగనే పెరగరు. ఏం తింటే బరువు పెరుగుతారో చూడండి. చాలామంది పిల్లలు భోజనం సరిగా తినరు. తినుబండారాలనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు. దీంతో బరువు పెరగకపోగా సన్నగా తయారవుతారు. ఇంకొందరు పిల్లలేమో ఎంత తిన్నా బరువు పెరగనే పెరగరు. ఏం తింటే బరువు పెరుగుతారో చూడండి.బక్కగా ఉండే పిల్లలకు భోజనం, స్నాక్స్ అంటూ రోజుకి నాలుగు సార్లు తినేలా చూడండి. అదే సమయంలో ఆ ఆహారం వారికి నచ్చేలా సులువుగా తినగలిగేదిగా ఉండాలి. బక్కగా ఉండే పిల్లలకు భోజనం, స్నాక్స్ అంటూ రోజుకి నాలుగు సార్లు తినేలా చూడండి. అదే సమయంలో ఆ ఆహారం వారికి నచ్చేలా సులువుగా తినగలిగేదిగా ఉండాలి. ఉడికించిన కోడిగుడ్డు, పండ్లతో చేసిన మిల్క్‌షేక్‌లు బరువు పెరిగేందుకు తోడ్పడతాయి. కోడిగుడ్డుతో చేసిన పదార్థాలు పొద్దున్నే అల్పాహారంగా ఇస్తే పిల్లలకు మాంసకృత్తులతో పాటు శక్తి కూడా లభిస్తుంది.ఉడికించిన కోడిగుడ్డు, పండ్లతో చేసిన మిల్క్‌షేక్‌లు బరువు పెరిగేందుకు తోడ్పడతాయి. కోడిగుడ్డుతో చేసిన పదార్థాలు పొద్దున్నే అల్పాహారంగా ఇస్తే పిల్లలకు మాంసకృత్తులతో పాటు శక్తి కూడా లభిస్తుంది.జావ ఇస్తున్నప్పుడు దానిపై పండ్ల ముక్కలు, ఎండుద్రాక్ష ఎక్కువ మోతాదులో వేసి పిల్లలకు ఇవ్వాలి. పీనట్ బటర్, వేయించిన పల్లీలు పిల్లలకు మంచి శక్తినిస్తాయి. జావ ఇస్తున్నప్పుడు దానిపై పండ్ల ముక్కలు, ఎండుద్రాక్ష ఎక్కువ మోతాదులో వేసి పిల్లలకు ఇవ్వాలి. పీనట్ బటర్, వేయించిన పల్లీలు పిల్లలకు మంచి శక్తినిస్తాయి.ఉడికించిన ఆలుగడ్డను నేరుగా కాకుండా ముద్దలా చేసి పాలు, ఛీజ్ కలిపి తినాలి. భోజనం తర్వాత పాలతో చేసిన పదార్థం, పండ్లతో చేసిన క్లస్టర్డ్, అరటిపండుతో చేసిన పదార్థాలను పెట్టడం తప్పనిసరి. ఈ విధంగా తింటే బక్కగా ఉండే పిల్లలు క్రమంగా బరువు పెరుగుతారు. ఉడికించిన ఆలుగడ్డను నేరుగా కాకుండా ముద్దలా చేసి పాలు, ఛీజ్ కలిపి తినాలి. భోజనం తర్వాత పాలతో చేసిన పదార్థం, పండ్లతో చేసిన క్లస్టర్డ్, అరటిపండుతో చేసిన పదార్థాలను పెట్టడం తప్పనిసరి. ఈ విధంగా తింటే బక్కగా ఉండే పిల్లలు క్రమంగా బరువు పెరుగుతారు. పాలు, పెరుగు కలిపిన అన్నం తింటే బరువు పెరగడానికి దోహదపడతాయి. పాలు, పెరుగు కలిపిన అన్నం తింటే బరువు పెరగడానికి దోహదపడతాయి. చిరుతిండ్లతో ఆకలి నశించే అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం పండ్లు , పండ్ల రసాలు ఇవ్వడం మంచిది. ఇడ్లీలు, మినుప లడ్డూలు తినిపించడం వల్ల కూడా పిల్లలు బరువు పెరిగే అవకాశం ఉంటుంది.చిరుతిండ్లతో ఆకలి నశించే అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం పండ్లు , పండ్ల రసాలు ఇవ్వడం మంచిది. ఇడ్లీలు, మినుప లడ్డూలు తినిపించడం వల్ల కూడా పిల్లలు బరువు పెరిగే అవకాశం ఉంటుంది.

# చన్నీళ్లతో స్నానం చేస్తే మంచిదా? వేడి నీటితోనా?



కాలమేదైనా కొందరు చల్లని నీళ్లతో, మరికొందరు వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. కానీ వాటి వల్ల ఎలాంటి ప్రయోజనాలుంటాయో చాలామందికి తెలియదు. చల్లని నీటితో స్నానం వల్ల దీర్ఘకాలికంగా లాభం లేదా నష్టం చేకూర్చే అంశాలేంటో చూద్దాం..కాలమేదైనా కొందరు చల్లని నీళ్లతో, మరికొందరు వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. కానీ వాటి వల్ల ఎలాంటి ప్రయోజనాలుంటాయో చాలామందికి తెలియదు. చల్లని నీటితో స్నానం వల్ల దీర్ఘకాలికంగా లాభం లేదా నష్టం చేకూర్చే అంశాలేంటో చూద్దాం.చాలామంది చల్లని నీళ్లు తాగినా, చల్లటి నీటితో స్నానం చేసినా జలుబు, దగ్గు వస్తుందని భయపడుతుంటారు. కానీ ఇది నిజం కాదు. చన్నీటితో స్నానం చేస్తే నెల రోజుల్లో బరువు తగ్గుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. చన్నీటితో స్నానం చేస్తే రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది.చాలామంది చల్లని నీళ్లు తాగినా, చల్లటి నీటితో స్నానం చేసినా జలుబు, దగ్గు వస్తుందని భయపడుతుంటారు. కానీ ఇది నిజం కాదు. చన్నీటితో స్నానం చేస్తే నెల రోజుల్లో బరువు తగ్గుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. చన్నీటితో స్నానం చేస్తే రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. చన్నీళ్లు శరీరానికి తగిలినప్పుడు రక్తప్రసరణ పెరిగి గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. ముఖ్యంగా శరీరంలో అనారోగ్యాలతో పోరాడే తెల్ల రక్తకణాల వృద్ధికి చన్నీళ్లు దోహదపడతాయి. రోగ నిరోధక శక్తి మెరుగుపడటానికి కూడా చన్నీళ్ల స్నానం ఉపయోగపడుతుంది. చన్నీళ్లు శరీరానికి తగిలినప్పుడు రక్తప్రసరణ పెరిగి గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. ముఖ్యంగా శరీరంలో అనారోగ్యాలతో పోరాడే తెల్ల రక్తకణాల వృద్ధికి చన్నీళ్లు దోహదపడతాయి. రోగ నిరోధక శక్తి మెరుగుపడటానికి కూడా చన్నీళ్ల స్నానం ఉపయోగపడుతుంది.

శరీరానికి అలసట, మనసుకు ఒత్తిడిగా ఉన్నప్పుడు చల్లని నీటితో స్నానం చేస్తే మంచి ఉపశమనం ఉంటుంది. ఊపిరితిత్తులు బాగా పనిచేయడానికి కూడా చన్నీటి స్నానం ఎంతో ఉపయోగపడుతుంది. కాలాలకు అతీతంగా చన్నీటి స్నానం చేస్తే మంచిది.శరీరానికి అలసట, మనసుకు ఒత్తిడిగా ఉన్నప్పుడు చల్లని నీటితో స్నానం చేస్తే మంచి ఉపశమనం ఉంటుంది. ఊపిరితిత్తులు బాగా పనిచేయడానికి కూడా చన్నీటి స్నానం ఎంతో ఉపయోగపడుతుంది. కాలాలకు అతీతంగా చన్నీటి స్నానం చేస్తే మంచిది.

చలికాలంలో సైతం చల్లని నీటితో స్నానం చేయడం మంచిది. శరీర దృఢత్వానికి కూడా చన్నీళ్ల స్నానం ఉపయోగపడుతుంది. చర్మ సంరక్షణకు కూడా చన్నీళ్లు ఎంతగానో ఉపయోగపడుతాయి. చల్లటి నీళ్లు రక్తప్రసరణను వేగవంతం చేస్తాయి. అందుకని ఒక్కసారిగా వేడిగా ఉన్న శరీరంపై చల్లటి నీళ్లు పోస్తే గుండె పోటు వచ్చే అవకాశం ఉన్నది. కాబట్టి స్నానానికి ఉపక్రమించిన తర్వాత పాదాల దగ్గర నుంచి ప్రారంభించాలి.

# మెల్లగా మళ్లీ పాగా వేస్తోందే..



టాలీవుడ్లో ఒకప్పుడు బిజీయెస్ట్ హీరోయిన్లలో రాశి ఖన్నా ఒకరు. కథానాయికగా తొలి చిత్రం 'ఊహలు గుసగుసలాడే' చిత్రంలో క్యూట్ లుక్స్‌తో కట్టిపడేసిన ఈ ఢిల్లీ భామ.. ఆ తర్వాత బెంగాల్ టైగర్, తొలి ప్రేమ, ప్రతి రోజు పండగే.. ఇలా మిడ్ రేంజ్ సినిమాలతో మంచి ఊపు మీదే కనిపించింది. ఇదే ఊపులో తన కెరీర్ ఇంకో లెవెల్‌కు వెళ్తుందనుకుంటే.. వరుస ఫ్లాపులు ఆమెను వెనక్కి లాగేశాయి. వరల్డ్ ఫేమస్ లవర్, పక్కా కమర్షియల్, థ్యాంక్యూ.. ఇలా వరుసగా డిజాస్టర్లు పడడంతో రాశి కెరీర్ గాడి తప్పింది.థ్యాంక్యూ తర్వాత ఏడాది పాటు తెలుగులో రాశికి ఛాన్సులే లేవు. ఆ టైంలోనే ఆమె బాలీవుడ్, కోలీవుడ్ మీద దృష్టిపెట్టింది. నెమ్మదిగా తెలుగు చిత్రాలకు దూరం కావడంతో ఇక ఇక్కడ ఆమె కెరీర్ ముగిసినట్లే అనుకున్నారంతా. కానీ కొంచెం గ్యాప్ తర్వాత రాశి మళ్లీ తెలుగులో బిజీ అవుతోంది.ఆల్రెడీ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' చిత్రంలో ఓ కథానాయికగా నటిస్తోంది రాశి ఖన్నా. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. టిల్ల స్క్వేర్ తర్వాత సిద్ధు నుంచి రాబోతున్న సినిమా కావడంతో దీనికి మంచి హైప్ ఉంటుందనడంలో సందేహం లేదు. ఇలాంటి సినిమాతో రీఎంట్రీ అంటే రాశికి ప్లస్సే. ఈ సినిమా చేస్తూనే ఇప్పుడు ఇంకో క్రేజీ ప్రాజెక్టులో అవకాశం దక్కించుకుంది రాశి. నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్లో 'భీష్మ' తర్వాత రాబోతున్న 'రాబిన్ హుడ్'లో తాజాగా ఛాన్స్ అందుకుందట రాశి. ఈ చిత్రానికి ముందు రష్మిక మందన్నాను కథానాయికగా అనుకున్నారు. కానీ తర్వాత తన స్థానంలోకి శ్రీ లీల వచ్చింది. ఈ చిత్రంలో ఇంకో ప్రత్యేకమైన పాత్రలో రాశి నటిస్తోందన్నది తాజా సమాచారం. ఈ రెండు చిత్రాలు వర్కవుట్ అయితే రాశి మళ్లీ టాలీవుడ్లో బిజీ అవ్వడానికి ఛాన్సుంది.

# స్టార్ హీరోకి కుమార్తెగా శ్రుతిహాసన్!



సూపర్ స్టార్ రజనీకాంత్ 171వ చిత్రం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇదీ లోకేష్ మార్క్ చిత్రమని తెలుస్తోంది. ఇందులో సూపర్ స్టార్ గోల్డ్ స్మగ్లర్ గా కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రజనీ న్యూ లుక్ తోనే అంచనాలు స్కైని టచ్ చేస్తున్నాయి. లోకేష్ మార్క్ హీరోని హైలైట్ చేస్తూనే రజనీ ఇమేజ్ ని అంతకంతకు రెట్టింపు చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఇందులో రజనీకి హీరోయిన్ పాత్ర ఉంటుందా? ఉండదా? అన్నది సస్పెన్స్ . లోకేష్ సినిమాలంటే కంటెంట్ ఒక్కటే కింగ్ కాబట్టి హీరోయిన్ ఉన్నా? లేకపోయినా? పర్వాలేదు అన్న ధీమా అందరిలో ఉంది. బిగ్గెస్ట్ డిజాస్టర్ అయితే సూపర్ స్టార్ కుమార్తె రోల్ ఒకటి సినిమాలో కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఆ పాత్రం కోసం స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ ని ఎంపిక చేసినట్లు ప్రచారం సాగుతోంది. సినిమాలో ఈ పాత్రకి అత్యంత ప్రాధాన్యం ఉందని..అందుకే ఆ పాత్రకు లోకేష్ శ్రుతిహాసన్ తీసుకుంటున్నట్లు గట్టిగానే వినిపిస్తుంది. అదే నిజమైతే శ్రుతిహాసన్ నటనలో కొత్త కోణంగా భావించొచ్చు. ఇప్పటికే హీరోయిన్ గా ఓవెలుగు వెలిగింది. అటుపై ఐటం భామగానూ నటించింది. అలాంటి ఆఫర్లకు కొదవుండదు. అయితే ఆ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉండాలి. అప్పుడే శ్రుతి హాసన్ కన్విన్స్ అవ్వడానికి ఛాన్స్ ఉంటుంది. ఇటీవలే లోకేష్ తో కలిసి శ్రుతి హాసన్ ఓ మ్యూజిక్ వీడియోలో నటించిన సంగతి తెలిసిందే. అందులో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ వావ్ అనిపించింది. లోకేష్ తో ఇలాంటి వీడియో చేస్తుందన్న సంగతి రిలీజ్ అయ్యే వరకూ ఎవరికీ తెలియదు. చిన్న వార్త కూడా లీక్ అవ్వకుండా జాగ్రత్తపడ్డారు. ఆ రకంగా అభిమానులకు ఇద్దరు మంచి సర్ ప్రైజ్ అందించారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి ర్యాపో కనిపిస్తుంది. తాజాగా లోకేష్ యూనివర్స్ లోకి శ్రుతిహాసన్ ని సిస్టర్ రోల్ తో ఎంట్రీ ఇప్పించాడు.



# అయ్యో శ్రీలీల.. మళ్లీనా?



టాలీవుడ్ ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది యంగ్ బ్యూటీ శ్రీలీల. పెళ్లి సందడి మూవీతో కుర్రాళ్ల మనసులు దోచుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత రవితేజతో చేసిన ధమాకా మూవీ సూపర్ హిట్ కావడంతో వరుస ఆఫర్లు అందుకుంది. టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారిపోయింది. కానీ కొద్దిరోజులుగా శ్రీలీలకు లక్ సరిగ్గా కలిసి రావడం లేదనే చెప్పాలి. గత ఏడాది నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు శ్రీలీల రాగా.. అందులో మూడు చిత్రాలు డిజాస్టర్లుగా మిగిలాయి. భగవంత్ కేసరి మాత్రమే హిట్ అయింది. 2024లో సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం మూవీతో థియేటర్లలోకి వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ సినిమా.. మిక్స్ డ్ టాక్ అందుకుంది. దీంతో సినిమాలకు కొద్ది రోజులు బ్రేక్ ఇచ్చి స్టడీస్ పై ఫోకస్ పెట్టాలని ఫిక్స్ అయిందట శ్రీలీల. శ్రీలీల రిజెక్ట్ చేసిందని వార్తలు వచ్చాయి. కొన్ని నెలలుగా కొత్తగా ఒక్క సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు ఈ బ్యూటీ. ప్రస్తుతం ఆమె చేతిలో పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే ఉంది. విజయ్ దేవరకొండ మూవీ నుంచి ఆమెనే తప్పుకుంది.

అయితే యంగ్ హీరో నితిన్.. రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీలనే హీరోయిన్ గా నటిస్తుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఎక్స్ట్రా ఆర్డినరీ సినిమా టైమ్ లో కూడా నితిన్.. శ్రీలీలతో మరో మూవీ చేస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు రాబిన్ హుడ్ నుంచి ఆమెను తప్పించినట్లు టాక్ వినిపిస్తోంది. శ్రీలీలను రాశీ ఖన్నాతో రీప్లేస్ చేసినట్లు తెలుస్తోంది. ముందు ఈ ప్రాజెక్ట్ లో హీరోయిన్ గా రష్మిక మందన్న అనుకున్నారు. ఆమె తప్పుకోవడంతో శ్రీలీలను సెలెక్ట్ చేశారట. ఇప్పుడు ఈమెను తప్పించి రాశిని ఎంచుకున్నట్లు సమాచారం. కానీ కొందరు ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీలీల నటించనుందని, రాశి కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. దీనిపై మేకర్స్ అధికారిక ప్రకటన ఇస్తేనే అసలు విషయం తెలుస్తుంది. ఇప్పటికే రాశీ ఖన్నా, నితిన్ శ్రీనివాస కళ్యాణం మూవీలో నటించగా.. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మరి రాబిన్ హుడ్ సినిమా విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాలంటే వేచి చూడాలి.

# హీరోయిన్లకు అయినా కన్ను కుట్టేలా



హీరోయిన్లకు అయినా కన్ను కుట్టే రూపం.. ఆ లుక్కు చూసారా? స్టార్ హీరో అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి ఒక టాప్ మోడల్ కి, అందమైన కథానాయికకు ఎంతమాత్రం తగ్గరని అభిమానులు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇలా డిజైనర్ లుక్ లో కనిపించడం స్నేహారెడ్డికి కొత్తేమీ కాదు. కానీ సెలబ్రిటీ వైఫ్స్ లో మోడలింగ్ లో సత్తా చాటే ట్యాలెంట్ తనకు ఉందని మరోసారి నిరూపిస్తూ ఈ కొత్త లుక్ లో కనిపించారు. గరిమగార్గ్ ఈ లుక్ కి స్టైలింగ్ చేసారు... రిమ్ జిమ్ డాడు ఔట్ ఫిట్‌కి రూపకర్త... అని స్నేహారెడ్డి సోషల్ మీడియాల్లో వెల్లడించారు. ప్రస్తుతం ఈ కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది. స్నేహా ఈ డిజైనర్ లుక్‌లో చాలా అందంగా ఉన్నారంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. లెదర్ తో డిజైన్ చేసిన బాటమ్.. డిజైనర్ టాప్ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయంటూ ప్రశంసిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో మీరా రాజ్ పుత్ తర్వాత టాలీవుడ్‌లో అంతటి అందగత్తెగా స్నేహా వెలిగిపోతున్నారు..! అంటూ ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. బన్ని సరసన కథానాయికగా నటించేస్తుందేమో! అని కొందరు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. స్టార్ హీరో అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియాలో పాపులారిటీ సంపాదించుకున్నారు. పుష్ప ఘనవిజయం సాధించాక పుష్ప 2తో సంచలనాలకు తెరతీయబోతున్నాడు. ఈ చిత్రాన్ని సుకుమార్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే టీజర్ విడుదల చేయగా వైరల్ గా దూసుకెళ్లింది. తదుపరి ట్రైలర్ తో మరింత దూకుడు ప్రదర్శించాలని సుక్కూ ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

# క్లీ వేజ్ కంచె దాటింది బాబో

కంచె సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ అందాల ఆరబోత విషయంలో టాప్ స్టార్ అనడంలో సందేహం లేదు. కెరీర్ ఆరంభించి దశాబ్ద కాలం అవుతున్నా కూడా ఇప్పటి వరకు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకోలేదు కానీ కేవలం తన అందాల ఫొటో షూట్స్ కారణంగా కెరీర్ లో కంటిన్యూ అవుతుంది. హీరోయిన్ గా ప్రగ్యా జైస్వాల్ యొక్క తాజా ఫొటోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో ప్రగ్యా జైస్వాల్ యొక్క అందాల ఆరబోతకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. బాలకృష్ణ తో అఖండ సినిమాలో నటించి సక్సెస్ దక్కించుకున్నా కూడా ఆఫర్లు రావడం లేదు కానీ ఇలాంటి హాట్ ఫొటోలతో ఈ అమ్మడు మరిన్ని ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉంది.ప్రగ్యా జైస్వాల్ యొక్క అందాల ఆరబోత గతంలో చాలా సార్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయినా కూడా ఈసారి కొత్తగా అన్నట్లుగా అభిమానులు తెగ చూస్తూ షేర్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రగ్యా అందానికి ఫిదా అవ్వకుండా ఉండలేమంటున్నారు.

అందాల విందు విషయంలో ప్రగ్యా జైస్వాల్ ముందు వరుసలో ఉంటుంది. ఆమె అందం ఎంతటి వారినైనా మంత్రముగ్ధులను చేయాల్సిందే. అందంతో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం. ఇంతటి ముద్దుగుమ్మను ఫిల్మ్ మేకర్స్ ఎందుకు పట్టించుకోవడం లేదో అంటూ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com